క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించండి

కృష్ణగిరి: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి అధికారులను సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆమె అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామాలు అభివృద్ధి బాటలో నడవాలంటే సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ మోహన్‌కుమార్, తహసీల్దార్ పురుషోత్తం పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని సోగనూరు గ్రామంలో ఎఫ్ఎంసీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా వాటర్ అందించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అనసూయమ్మ, సర్పంచ్ లక్ష్మీకాంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఎంఅండ్‌హెచ్‌ఓ పర్యటన

హొళగుంద: మండల పరిధిలోని నెరణికి గ్రామంలో బుధవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ రామగిడ్డయ్య పర్యటించారు. ఇటీవల ఫుడ్ పాయిజన్ వల్ల వాంతులు, విరేచనాలై తీవ్ర అస్వస్థతకు గురైన కుటుంబాన్ని కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన వెంట పీహెచ్‌సీ డాక్టర్ న్యూటన్, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నీ

వెల్దుర్తి: గుంటుపల్లె గ్రామ లక్ష్మీగుంటిరంగస్వామి తిరునాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27 నుంచి సూపర్ 10 టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వడ్డె శ్రీనివాసులు జ్ఞాపకార్థంం జరిపే టోర్నమెంట్ విన్నర్స్‌కు రూ.20,016లు, రన్నర్స్‌కు రూ.10,016లు అందించనున్నామన్నారు. 8886004480, 6281462180 నంబర్లకు ఫోన్ చేసి రూ.600లు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్ల పేరు నమోదు చేయించుకోవాలన్నారు.

వృద్ధుడి మృతి

మద్దికెర: పెరవలి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో యాచిస్తూ జీవనం సాగించే ఓ వృద్ధుడు బుధవారం మృతిచెందాడు. గ్రామస్తుల తెలిపిన వివరాలు.. గుంటూరు జిల్లా నాదేండ్ల గ్రామానికి చెందిన సుబ్బారావు (62) కొన్ని రోజుల క్రితం గ్రామానికి వచ్చి యాచిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం ఆరోగ్యం బాగోలేదని స్థానికులకు చెప్పడంతో వారు అంబులెన్సులో పత్తికొండకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

ప్రకృతి వ్యవసాయం చేయండి

వెల్దుర్తి: ఆరోగ్యంగా ఉండేందుకు, భూమి సా రం పెంచేందుకు, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు, తక్కువ పెట్టుబడులు, నాణ్యమైన దిగుబడులతో లాభాలు ఆర్జించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రకృతి వ్యవసాయ సబ్ డివిజన్ అధికారి మా బువలి సూచించారు. బుధవారం మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో ఆయన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రయోగాత్మకంగా వివరించారు. నవధాన్యాల సాగు చేసి మొలకెత్తిన తర్వాత 45 రోజులకు భూమిలో కలియదున్ని భూమి సారం పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

కృష్ణగిరి:మండలంలోని కంబాలపాడు పంచాయతీ పరిధిలోని పెనుమాడ, గుడెంపాడు గ్రామాల్లో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి బుధవారం తెలిపారు.పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హాజరుకానున్న కార్యక్రమంలో మండలస్థాయి అధికారులతోపాటు సచివాలయ ఉద్యోగులు, వ లంటీర్లు,పార్టీశ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు వాహనాల వేలం

పత్తికొండ రూరల్: అక్రమ మద్యం రవాణా, నాటుసారా తరలింపు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 28న స్థానిక సెబ్ కార్యాలయ ఆవరణంలో వేలం పాట నిర్వహించనున్నట్లు సీఐ ప్రశాంత్‌విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

కృష్ణగిరి: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు అన్నారు. మండల పరిధిలోని ఆలంకొండ, పెనుమాడ తదితర గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి చిత్రపటం ఉన్న స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు.

చేనేతలను ఆదుకోవాలి

నందవరం: కోడుమూరు కేంద్రంగా చేనేత బోర్డు ఏర్పాటు చేసి నేతన్నలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని నాగలదిన్నెలో సీపీఎం బృందం పర్యటించి చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు, గురుశేఖర్, నాయకులు ఎల్లేష్, స్వామిదాసు పాల్గొన్నారు.


పట్టణంలోని బాలికల హైస్కూల్ జలమయమైన మైదానంలో నడిచి వెళ్తున్న విద్యార్థినులు


కోసిగి రోడ్డులో వర్షపు నీటితో నిలిచిపోయిన వాహనాలు


పట్టణంలోని గుడికల్ రోడ్డులో తాగునీటి పంప్‌హౌస్ మునిగిన దృశ్యం


పట్టణంలోని ఓ షాపు అండర్‌గ్రౌండ్ స్టాక్ పాయింట్‌లో చేరిన నీరు

కాలనీలు జలమయం

- ఎమ్మిగనూరు మండలంలో భారీ వర్షం
- 108.2 మిల్లీమీటర్లుగా వర్షపాతం నమోదు
- పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం
- పొంగిపొర్లిన వాగులు, వంకలు

ఎమ్మిగనూరు టౌన్/రూరల్: మండలంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో వర్షపాతం 108.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు శివారులోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 1వ వార్డులో గడిగె లక్ష్మమ్మ ఇల్లు కూలిపోయింది. గుడిసెలు, దుకాణాల్లో నీరు చేరడంతో సరుకులు తడిసిపోయి ఆర్థిక నష్టం చేకూరింది. రిలయన్స్ పెట్రోల్‌బంక్ వద్ద రాయచూరు జాతీయ రహదారి, కోసిగి, సోగనూరు రోడ్లపై వర్షపు నీరు ఎక్కిపారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. షైమాలగేరి వద్ద బ్రిడ్జి కోసం వేసిన పైపులు, 15వ వార్డులో రెండు మోటార్‌బైక్‌లు డ్రైనేజీలో కొట్టుకుపోయాయి. గుడికల్ చెరువు పొంగిపొర్లింది. గుడికల్ రోడ్డులోని తాగునీటి పంప్‌హౌస్ నీటితో మునిగిపోవడంతో మున్సిపల్ అధికారులు స్పందించి పంప్‌హౌస్‌లో నీటిని తొలగించి మోటార్లకు మరమ్మతులు చేయించారు. ప్రధాన రహదారుల్లో డ్రైన్లలో అడ్డు పడిన చెత్తను కమిషనర్ గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు, డీఈ, ఏఈలు మనోహర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సిబ్బందితో తొలగించారు. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన వేరుశెనగ తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డీఈ మనోహర్‌రెడ్డి తదితరులు పలు కాలనీల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు రాజేష్, శేఖర్, సంజీవ్, ఉదయ్ తదితరులు తహసీల్దార్ జయన్నను కలిసి వర్షంతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

- బనవాసి గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్, 3 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కె.నాగాలాపురంలో 3 విద్యుత్ స్తంభాలు, కడిమెట్లలో 3, కె.తిమ్మాపురంలో 1 స్తంభం నేలకొరిగాయి. కె.నాగలాపురంలో విద్యుత్ స్తంబాలు నేలకొరగటంతో రోడ్డుపై విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. విద్యుత్ అధికారులు స్పందించి సరఫరా నిలిపివేయటంతో భారీ ప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని రూరల్ ట్రాన్స్ కో ఏఈ సునీల్ తెలిపారు.
- గోనెగండ్ల: మండలంలో 65.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హంద్రీనది పరివాహక ప్రాంతాలు ఆలూరు, ఆస్పరి, ఆదోని తదితర ప్రాంతాల్లో వర్షాలు కురువడంతో అగ్రహారం, గంజిహళ్లి మల్లెల వంకకు తెల్లవారు జాము నుంచి ఉదయం 10 గంటల వరకు వరద నీరు వచ్చి చేరిడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల రైతులు పంట పొలాల్లో ఆరబోసిన మిరప పంట వర్షానికి కొట్టుకుపోయింది.
- నందవరం: మండలంలో 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నదికైరవాడి, గంగవరం, జొహరాపురం, పెద్దకొత్తిలి, నాగలదిన్నె, గురజాల, రాయచోటి, చిన్నకొత్తిలి, కనకవీడు, నందవరం తదితర గ్రామాల్లో వరి పైర్లు నేలకొరిగాయి. కోతలు పూర్తి పొలాల్లో ఆరబోసిన వరి ధాన్యం, మొక్కజొన్న, ఎండు మిర్చి వానకు తడిసిపోయింది. చేతికి వచ్చిన పంటలు వర్షార్పణం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నకొత్తిలి గ్రామం వద్ద నాగలదిన్నె- మంత్రాలయం వెళ్లే దారిలో కల్వర్టు కోతకు గురి కావడంతో 2.00 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్ అండ్ బీ అధికారులు తాత్కాలిక రోడ్డు వేసి రాకపోకలను పునరుద్ధరించారు.


షైమాలగేరిలో బ్రిడ్జి పైపులు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడుతున్న ఎర్రకోట జగన్, కమిషనర్


బాధితురాలికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న కౌన్సిలర్ నాగేషప్ప


ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల-నాగలాపురం గ్రామాల మధ్య రోడ్డుపై పడ్డ విద్యుత్ తీగలు


నందవరం మండలం చిన్నకొత్తిలి వద్ద కోతకు గురైన కల్వర్టు


గోనెగండ్ల: గంజిహళ్లి గ్రామం దగ్గర పొంగి పొర్లుతున్న మల్లెల వాగు వంక


ఎమ్మిగనూరులో ఉధృతంగా ప్రవహిస్తున్న వంక

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మద్దికెర: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ మోహన్‌దాస్ సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయాల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఏ మేరకు జరుగుతున్నాయన్నారు. పేదలకు సత్వర వైద్యసేవలు అందించడానికి వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో ప్రతిరోజు స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్హులైన వారందరికి ఇంటి పట్టాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. పోషక పదార్థాలు అందుతున్నాయా లేదా అని అక్కడి గర్భిణులను, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో హౌసింగ్ డీఈ గురుప్రసాద్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ నరసింహమూర్తి, ఎంఈఓ రంగస్వామి పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ మోహన్‌దాస్

పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మరు

- మంత్రి గుమ్మనూరు జయరాం

చిప్పగిరి: పాదయాత్ర చేసినా, పొర్లు దండాలు పెట్టినా నారా లోకేష్‌ను, టీడీపీని ప్రజలు నమ్మరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం మంత్రి స్వగ్రామం గుమ్మనూరులో దేవరను పురస్కరించుకుని మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడమే పనిగా లోకేష్ పాదయాత్ర సాగిస్తున్నారన్నారు. నవరత్నాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి వర్గానికి మేలు జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజల వద్దకే తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నే అన్నారు. 2024లో ఆయనే మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మంత్రి వెంట దేవర గట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎంపీపీ జూటూరు హేమలత, చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు ఉన్నారు.


గ్రామ దేవత పూజలో పాల్గొన్న మంత్రి జయరాం

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలి

నందవరం: స్పందనలో వచ్చే అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా పరిశ్రమల మేనేజర్, నందవరం మండల స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులను, ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం 1, 2, 3 గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. విధులు, సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిత్యానందరాజు, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, ఎంఈఓ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల మేనేజర్, స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డి

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తారు

పత్తికొండ రూరల్: కేంద్రంలో మతతత్వ బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్నే మార్చేస్తారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక తేరుబజారులో సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం ఆమోదయోగ్యంగా లేదని ఆర్‌ఎస్ఎస్ నేతలు బహిరంగంగా చెబుతున్నారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు వెళ్లి ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పి మతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. నిత్యావసరాల ధరల నియంత్రణ, ఏటా 2 కోట్ల ఉద్యోగాల భర్తీ, నల్లధనం వెలికితీత, పేదరిక నిర్మూలన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ప్రజాసమస్యలను విస్మరిస్తున్న మోదీ సారథ్యంలోని బీజేపీని గద్దెదింపేందుకు దేశంలోని 21 రాజకీయ పార్టీలను కలుపుకుని ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో పురోగతి సాధించాలి

ఆలూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించాలని మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ సూచించారు. బుధవారం ఆయన పట్టణంలోని ఎంపీపీ మెయిన్, ఉర్దూ హైస్కూల్ గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. వేసవి సెలవులు పూర్తయ్యేలోపు పనులు పూర్తి చేయాలని ఎంఈఓ కోమలాదేవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయ సమావేశం భవనంలో అధికారులతో సమావేశమయ్యారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయం-2ను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. అన్ని రకాల సర్వీసులు ప్రజలకు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ అల్లబకాష్, ఎంఈఓ కోమలా దేవి, ఈఓపీఆర్డీ ప్రకాష్ నాయుడు, విద్యుత్ ఏఈ లోకేష్, ఏపీఓ హేమసుందర్, హౌసింగ్ జేఈ జాఫర్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈలు చౌడా రెడ్డి, మోహన్ ఉన్నారు.

- జగనన్న లేఅవుట్లలో ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని హాలహర్వి మండల ప్రత్యేక అధికారి రామాంజనేయులు సూచించారు. బుధవారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గూళ్యం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ మల్లికార్జున, ఎంపీడీఓ అంటోని ఉన్నారు.


ఎంపీపీ మెయిన్ స్కూల్‌లో పనులు పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ వెంకట నారాయణ

అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

ఆలూరు: అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని దేవనకొండ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అధికారులకు సూచించారు. దేవనకొండ ఎంపీడీఓ సమావేశ భవనంలో బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై పర్యవేక్షణ ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ గౌరీదేవి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించండి

వెల్దుర్తి: సాగులో సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించి లాభాలు ఆర్జించాలని శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సూచించారు. మండల పరిధిలోని రామళ్లకోట రైతులకు బుధవారం సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు 50శాతం రాయితీతో మంజూరైన టార్పాలిన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ వెంకటేశ్వర్లు, కర్నూలు హార్టికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి, కేవీకే బనవాసి శాస్త్రవేత్తలు రమేశ్ నాయక్, నీలిమ, డీఆర్‌సీ, వెల్దుర్తి ఏఓలు శిధర్ రెడ్డి, అక్బర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవస్వామి, రాధాకృష్ణారెడ్డి, మాలిక్‌బాషా పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు అందించాలి

గోనెగండ్ల: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి సూచించారు. బుధవారం హెచ్. కైరవాడి 1, 2వ సచివాలయాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేష్, తహసీల్దార్ వేణుగోపాల్, ఏఓ రాజకిషోర్‌తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు శాతాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న జేడీ వరలక్ష్మి

సత్తా చాటిన 'గురుకులం' విద్యార్థినులు


ప్రత్యూష


పూజిత


విజ్జి



అంజలి


వెల్దుర్తి: ఇంటర్ ఫలితాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకులం విద్యార్థినులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్‌లో 89.3 శాతం, సీనియర్ ఇంటర్‌లో 78 శాతం విద్యార్థినులు పాసైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసూన తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో ప్రత్యూష 470 మార్కులకు 450, పూజిత 449, బైపీసీలో 440 మార్కులకు విజ్జి 426, ప్రశాంతి 420 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో 1000 మార్కులకు అంజలి 952, శ్రావణి 936 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

కేజీబీవీ విద్యార్థినులు..


తుగ్గలి: ఇంటర్ ఫలితాల్లో స్థానిక కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ చూపినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సాలమ్మ తెలిపారు. ఫస్టియర్ బైపీసీలో 32 మందికి గాను 14 మంది, సెకండియర్‌లో 28 మందికి గాను 13 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫస్టియర్ బైపీసీలో రాజమ్మ 388, హాసిని 384, సెకండియర్ బైపీసీలో సుమిత్ర 909, రాణి 902 మార్కులు సాధించారన్నారు.


హొళగుంద: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 167 మంది విద్యార్థులకు గాను 80 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఎంపీసీలో తిరుమల 948/1000, బైపీసీలో మహంతేష 944/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 190 మందికి గాను 63 మంది పాసయ్యారు. ఎంఈసీలో రంగస్వామి 427, ఎంపీసీలో మాబుసుభాని 426 మార్కులు సాధించారు.


ఎం. మణి



జి. ఇందు

కృష్ణగిరి: మండలంలోని కంబాలపాడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాలలో 175 మంది విద్యార్థులు పాసైనట్లు ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. జూనియర్ సీఈసీలో మహాలక్ష్మి 449, ప్రవళిక 448, సీనియర్ బైపీసీలో మణి 958, ఇందు 943 మార్కులు సాధించారన్నారు. అలాగే కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం ఐదుగురు మాత్రమే పాసయ్యారు.



జయప్రకాష్



ఫరీదా బాను

ఆలూరు రూరల్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం సాయంత్రం వెలువడిన ఫలితాల్లో ఆలూరు మోడల్ స్కూల్ విద్యార్థి జయప్రకాష్ సెకండ్ ఎంపీసీలో 1,000 గాను 973 మార్కులు సాధించాడు. ఇదే స్కూల్ ఎంపీసీ విద్యార్థి ఫరీదా బాను 960, ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపీసీ విద్యార్థి కావేరి 873 మార్కులు సాధించారు. ఆలూరు జూనియర్ కళాశాలలో ఏ అండ్ టీ గ్రూపు విద్యార్థిని రాణి 924 మార్కులు సాధించింది.


డి.సమీర్

ఎమ్మిగనూరుటౌన్: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సెకండ్ ఎంపీసీలో డి.సమీర్ 956, అమ్రేష్ 898, చక్రవర్తి 869, సాయి కుమార్ 832, బైపీసీలో ఖలీల్ 955, సీఈసీలో ప్రతీష్‌కుమార్ 914, హెచ్ఈసీలో మహదేవప్ప 833, జూనియర్ ఎంపీసీలో మాధవ్ 403, మహమ్మద్‌ఖైఫ్ 378, వీరన్న 362, అక్షయ్ 359 మార్కులు సాధించినట్లు కళాశాల అధ్యాపకులు రంగస్వామి తెలిపారు.


జయంతి


పి.సుమతి

గోనెగండ్ల: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరానికి 109 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49 ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 92 మంది విద్యార్థులకు గానూ 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ తెలిపారు. సెకండ్ బైపీసీలో బోయ జయంతి 949, పి.సుమతి 937, గుడిసె అఖిల 915, బి.రియాజ్ 913, ఫస్ట్ఇయర్ బైపీసీలో ఎం. శ్రావణి 401 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.